తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
03.03.2025 | పేజీలు : 08
Follow :





## బోనమెత్తిన బొల్లారం

**నాగిరెడ్డిపేట్(జనంసాక్షి):** మండలంలోని బొల్లారం గ్రామంలో దుర్గ మాత టెంపుల్ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో బోనాల పండుగ ఘనంగా జరుపుకుంటున్నారు. గ్రామంలోని ఆడపడుచులు బోనాలను అందంగా అలంకరించి నూతన వస్త్రాలు ధరించుకొని నెత్తిన బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గ్రామం నుండి ఆలయం వరకు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు.అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు యాగం అన్నదనం మరియు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలోనీ అందరూ పిల్ల పాపలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో చల్లగా చూడాలని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గడ్డం ప్రభు గౌడ్,నారాయణ, శాంతాబాయి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చదువే ఆయుధం

### విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే శ్రద్ధతో చదువుకోవాలి

### త్రాగునీటిపై పత్రికలో వచ్చిన వార్త అవాస్తవం : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**ఎల్లారెడ్డిపేట, మార్చి 02, (జనంసాక్షి):** జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు చదువే అత్యుత్తమైన ఆయుధమని, మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిత్యం సాధన చేయడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలోని ఏలకవ్య రెడెన్షియల్ విద్యాలయాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, స్టోర్ రూం, టాయిలెట్స్, మైదానం, విద్యార్థులకు కల్పిస్తున్న ఇతర మౌలిక వసతులు, సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రసాధ్యిలో పరిశీలించారు. విద్యార్థులకు ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

**పత్రికలో త్రాగునీటిపై వచ్చిన వార్త అవాస్తవం....**

రాజన్నసిరిసిల్ల జిల్లాలో త్రాగు నీటికి ఎక్కడ ఇబ్బంది లేదని జిల్లా కలెక్టర్ కుమార్ ఝ ఒక ప్రకటనలో తెలిపారు. నమస్తే తెలంగాణ దినపత్రికలో ఆదివారం వచ్చిన వార్త కథనం పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రిజెండర్ జారీ చేశారు.



నమస్తే తెలంగాణ వార్త కథనంలో ఎల్లారె



డ్డిపేట మండలం బాకుర్‌పల్లి తండాలో మిషన్ భగీరథ త్రాగు నీరు అందడం లేదని ప్రచురించిందని, ఇందులో వాస్తవం లేదని, సత్యదూరం అని కలెక్టర్ తెలిపారు. బాకుర్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫరా సజావుగా జరుగుతుందని, ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఎటువంటి త్రాగునీటి కొరత లేదని తెలిపారు. పొలాలకు కాలువలో నీరు రావడం లేదని తప్పుడు వార్తలను నమస్తే తెలంగాణ పత్రికలో ప్రచురించడం జరిగిందని, జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేదని, వార్త కథనాలు రాసే ముందు జిల్లాలో వాస్తవాలు తెలుసుకొని వాస్తవ పరిస్థితులను మాత్రమే ప్రచురించాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక అధికారులను ఆ గ్రామానికి పంపించి విచారణ జరుపగా గ్రామస్తులు మాకు ట్యాంక్ నుండి త్రాగు నీరు వస్తుందు. అదేవిధంగా మీషన్ భగిరథ నీళ్లు కూడా వస్తున్నాయని త్రాగునీటి సమస్య లేదని ప్రజలు చెప్పడం జరిగిందన్నారు.



## అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

### బాధిత కుటుంబానికి

### బీఆర్ఎస్ నిధి నుండి కేటీఆర్ ఆర్థిక సాయం

ముస్తాబాద్ మార్చి 2 (జనంసాక్షి):అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డా మండలము పోతుగల్ గ్రామంలోని జెల్లా దేవయ్య (52) బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ సభ్యులు తారక రామారావు క్షేత్రస్థాయిలో పరామర్శించి, పార్టీ నిధి నుండి రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రజల పక్షాన ఉండి ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ తో మాట్లాడి మండలానికి వ్యవసాయానికి నీరు అందించే విధంగా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, బొంపెల్లి సురేందర్ రావు, తన్నీరు బాబురావు, శరత్ రావు, డాక్టర్ చంద్రశేఖర రావు, చందు, మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు, పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీపాద రావు జయంతి

### పలు సేవా కార్యక్రమాల్లో

### పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు జయంతి సందర్భంగా మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభించారు.ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, హాస్పటల్లో పనిచేసే సిబ్బందికి చీరలు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని బస్టాండ్ లో మజ్జిగ ప్యాకెట్ లో పంపిణీ చేశారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలేందర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీల్లో



గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సాయి చరణ్ (టింకు) టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (13వ వార్డ్ యువసేన) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

## నేడు మల్కాపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల

### కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి

**ఎల్లారెడ్డిపేట, మార్చి 02, (జనంసాక్షి):** మల్కాపేట రిజర్వాయర్ నుండి తొమ్మిదవ ప్యాకేజ్ కెనాల్ ద్వారా వస్తున్న గోదావరి జలాలను రైతుల కోసం వెంటనే నీటిని విడుదల చేయాలని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సోమవారం నీటిని విడుదల చేయడం జరుగుతుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజవకర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామ సమీపంలోని కెనాల్ ద్వారా గత నెల 14న మూడు రోజుల పాటు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు., ఆ నీటిని ట్రాయల్ రూపంలో



విడుదల చయడం జరిగిందని, సోమవారం నుండి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. అన్నదాతలు అధైర్యపడవద్దని, ఈ నీటిని రైతుల వ్యవసాయ పొలాలకు వినియోగించుకొని పంటలు ఎండిపోకుండా కాపాడుకోవాలని అన్నారు. కొంతమంది చేసే తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మవద్దని ప్రభుత్వం రైతుల కోసం వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ద చూపిస్తుందన్నారు. దేవుని గుట్ట తండ దగ్గర జెసిబి పనులకు ఆటంకం అవడంమూలంగా నీటిని నిలిపివేశామని, మల్కపేట రిజర్వాయర్


మిగతా 2లో..



## మానేరు కాలువకు చివరి ఆయకట్టుకు నీరు కొనసాగించాలి

**ముస్తాబాద్ మార్చి 2( జనంసాక్షి):**

ముస్తాబాద్ మండలం తేర్లుమద్ది గ్రామంలో చివరి ఆయకట్టు రైతులకు వ్యవసాయానికి నీరు అందించాలని. బైతి నవీన్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు తప్పితే మా ఆయకట్టు ప్రాంతం ఉన్నటువంటి రైతు లకు ఎప్పుడు కూడా పంటల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తప్ప అన్ని ప్రభుత్వాలు కూడా మొండిచేయ్యే చూపుతున్నాయి. పూర్తిగా నీళ్ళు వస్తాలేవు అని ఈ ఈ కలిస్తే సానుకూలంగా స్పందించి 2 రోజులకే వాళ్ళ లెక్కల ప్రకారం వారానికి 2 రోజులు వస్తాయని చెప్పిన, రోజుకు 10 గంటలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఇది ఇలాగే ఉంటే వచ్చే శనివారం చూసి ఆ తరువాత తాసిల్దార్ ఆపీసు ను. ఇరిగేషన్ ఆఫీసు ను. ముట్టడిస్తాం దశలవారీగా ఇరిగేషన్ ఆఫీసు ను. ముట్టడిస్తాం దశలవారీగారైతులతో పెద్ద ఎత్తున ఇరిగేషన్ ఆఫీస్ ముందు నిరసన తెలుపుతాం. తెర్లుమద్ది బిఆర్ ఎస్ నాయకులు బైతి నవీన్ హెచ్చరించడం జరిగినది అజ్మీర శంకర్ నాయక్, మదునూరి చంద్రయ్య, అంతడుపుల దేవయ్య, ఉల్లి బాబు, బండిపెల్లి చంద్రమౌళి,కట్ట అనిల్, టోవిటి బాబు, కొమ్మేట రాజు, దాసరి భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మొదలైన పవిత్ర,రంజాన్ ఉపవాసమాసం

**ఎలిగేడు,మార్చి 02(జనంసాక్షి) :** శనివారం నెల వంక కనబడడం తో మార్చి 02 నుండి పవిత్రరంజాన్ పండుగ ఉపవాసమాసం మొదలైనట్లు ఎలిగేడు మండలం ముస్లిం లు తెలిపారు. నమాజ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఉపవాసం దీక్షలు రోజుకు ఐదు పూటల నమాజులు చేయనున్నట్టు వారు తెలిపారు. పవిత్ర రంజాన్ పండుగ ను ముస్లిం లు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని స్పష్టం చేశారు.

## మానవ హక్కుల కమిషన్ సభ్యుడిని సన్మానించిన మట్ట వెంకటేశ్వర్ రెడ్డి




ముస్తాబాద్ మార్చి 2 (జనంసాక్షి):అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఎండి.జహంగీర్ ను సన్మానించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, నాయకులు ఏళ్ల రామ్ రెడ్డి, దమ్మ రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురోజుల నరేంద్ర చారి ,తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణకు విరాళం

**శ్రీపాద జయంతి సందర్భంగా**

**అందజేసిన మాజీ వార్డ్ మెంబర్ బిల్లా కృష్ణ**



**మంథని, (జనంసాక్షి) :** అజాత శత్రువు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా సిద్దిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శాలపల్లి నల్ల పోచమ్మ గుడి ఆవరణలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కొరకై ఐటీ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు వీరాభిమాని మాజీ వార్డ్ మెంబర్ బిళ్ల కృష్ణ గ్రామ చత్రపతి శివాజీ యువసేన సభ్యులు మాటేటి శ్రీకాంత్, మాటేటి ఆదిత్య, బిల్ల అంజి లకు 5,001/- రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ బంగారి మహేష్, ప్రధాన కార్యదర్శి నామని శ్రీకాంత్, యూత్ నాయకులు బిల్ల నరేష్ కుమార్, మోర శ్రవణ్ కుమార్, జాబు సది, చిప్ప రాజ్ కుమార్ చిన్న, సుంచు పవన్, వోడ్నాల శ్రీకాంత్,పిట్టల అక్షయ్ కుమార్, మాటేటి శ్రీనివాస్, మాటేటి శ్రీనివాస్ చిన్న, చిప్ప శ్రీధర్, తౌటం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు ఆశయాల సాధనకు కృషి చేయాలి

**ఘనంగా జయంతి వేడుకలు**

**- పేదల, బడుగు వర్గాల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసిన శ్రీపాద రావు**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



సుల్తానాబాద్,మార్చి 02 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 88 వ జయంతిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు,మాట్లాడుతూ రాజకీయాల్లో హుందాతనానికి శ్రీపాదరావు నిలువుటద్దమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,శాసనసభ స్పీకర్ గా పనిచేసి ఆ పదవికే వన్నె తీసుకువచ్చారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజా నాయకునిగా, అజాతశత్రువుగా శ్రీపాదరావు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని విజయరమణ రావు పేర్కొన్నారు. శ్రీపాదరావు రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, దన్ నాయక్,దామోదర్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, అమీరిశెట్టి రాజలింగం, దన్ నాయక్, శ్రీనివాసరావు, దుగ్యాల సంతోష్ రావు, రవీందర్,పలువురు నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి దుద్దిల్ల శ్రీపాద రావు



**- ఏరియా జీఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్ కాలనీ మార్చి 02 (జనంసాక్షి) : మాజీ స్పీకర్ శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు ప్రజల మనిషియని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆదివారం జీఎం కార్యాలయ ఆవరణలో శ్రీపాదరావు 90వ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, ఉద్యోగులతో కలిసి దుద్దిల్ల శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించి మాట్లాడారు. 1935 మార్చి 2వ తేదీన ధన్వాడలో జన్మించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావ్ ప్రజల మనిషిగా, ప్రజలతో మమేకమై సర్పంచ్ స్థాయి నుండి ఏంఎల్ఏగా మంథని నియోజక వర్గం నుండి శాసన సభ ఎన్నికై ఎనలేని సేవా చేశారని, ఉమ్మడి ఆంద్రప్రదేశ్ శాసన సభ స్పీకర్గా సమర్ధవంతంగా పని చేశారన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి తద్వారా సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వారి కుమారుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు కూడా తండ్రికి తగ్గ తనయుడుగా అజాత శత్రువుగా ఉంటూ అందరి మన్ననలను పొందుతూ రాష్ట్రంలో కీలక మంత్రి పదవి నిర్వహిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం నందికొండ వంశీధర్, జీఎం ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**8వ కాలనిలో ఘనంగా శ్రీపాదరావు జయంతి**

యైటింక్లయిన్ కాలనీ మార్చి 02 (జనంసాక్షి) : పట్టణములో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా షాపింగ్ కాంప్లెక్స్ వెనుకాల గల స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. . ముందుగా షాపింగ్ కాంప్లెక్స్ వెనుకాల గల స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎనలేని సేవ చేశారని,ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి, బీ. శంకర్నాయక్, జక్కుల దామోదర్రావు, దేవనపల్లి చక్రపాణి, నాచగోని దశరథమ్గౌడ్, గడ్డం తిరుపతియాదవ్, దుర్గాప్రసాద్, ఆరుకాల శ్రీనివాస్, ఇరికి మహేష్,చిలుముల అవినాష్, సురేష్, మహిళలు పాల్గొన్నారు.



## నేడు మల్కాపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల

దగ్గర షట్టర్ లేపి నీటిని విడుదల చేస్తామని అన్నారు. మధ్య మానేరు నుండి 0.5 టిఎంసిల నీటిని మల్కపేట రిజర్వాయర్ పంపింగ్ చేయడానికి ఏర్పాటు జరుగుతున్నాయని అన్నారు. 9వ ప్యాకేజి కాలువ ద్వారా ఎగువమానేరుకు నీరంధించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. శ్రీరాంసాగర్ నుండి మధ్య మానేరు ద్వారా మల్కపేట రిజర్వాయర్కు నీటిని తరలించడం జరుగుతుందని ఈ విషయంపై మంత్రి ఉత్తం కుమార్రెడ్డితో తాను స్వయంగా చర్చించడం జరిగిందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కేకే మహేందర్రెడ్డి అన్నారు.

## రేపు నారాయపూర్ రిజర్వాయర్ నుండి మోతే వాగుకు నీటి విడుదల

**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం మోతె వాగు పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రైతులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సత్యం సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల్లో నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి మోతె వాగులోకి నీటిని విడుదల చేసి, పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని ఆదేశించారు. మోతె వాగులోకి నీటి విడుదల వల్ల మండలంలోని రామడుగు, కొరటపల్లి, గోలిరామయ్యపల్లి, మోతె, కొక్కెరకుంట, వన్నారం గ్రామాల రైతులకు పంట చేతికి అందివస్తున్న సమయాన చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నీటి విడుదలకు సహకరించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే గారికి మోతె పరివాహక ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ను ఖండిస్తున్నాం

మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.॥ కొండ దేవయ్య



**వేములవాడ (జనంసాక్షి)** తీన్మార్ మల్లన్న బీసీ కులగణన సర్వే ఆశాస్త్రీయంగా జరిగిందని, అందుకు సంబంధించిన అన్ని ఆధారాలతో ఎండ గట్టినందున మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీకి బీసీ ల మున్నూరు కాపుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికే మా మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపదికన మంత్రి వర్గంలో మాకు స్థానం లేదు.కులగణన సర్వే లో బీసీ ల జనాభ తగ్గించారు ఆని అన్నారు. దానిలో మున్నూరు కాపుల జనాభా 40 లక్షలు ఉంటే,13 లక్షలు ఉన్నారని లెక్కల్లో చెబుతున్నారు. రాష్ట్రం లో రెడ్డి కులస్థుల సంఖ్య పెరిగింది. రాష్ట్ర జనాభాలో 4 కోట్ల 20 లక్షలు ఉంటే ,అందులో 40 లక్షల దాకా ఉన్నాము. రాష్ట్ర జనాభాలో మూడున్నర శాతం కాదు మేము ఉన్నది రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్నామన్నారు. మున్నూరు కాపులు తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మమ్ములను 5 వ స్థానంలోకి నెట్టి వేసింది.త్వరలో లక్షలాది మున్నూరు కాపులలో హైద్రాబాద్ లోని పరెడ్ గ్రౌండులో మున్నూరు కాపుల ఆత్మగౌరవ బహిరంగ సింహ గర్జన జరుపాలని అన్ని రాజకీయ పార్టీలలోనున్న కాంగ్రెస్, బీజెపీ,బి అర్ ఎస్ పార్టీలలో నున్న ప్రజా ప్రతినిధులు తీర్మానించారు. మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి ప్రకటించి అధికారంలోకి రాగానే ఫైనాన్స్ కార్పొరేషన్ కాకుండా సొసైటీనీ మంజూరు చేసి మున్నూరు కాపులను ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అంతే కాకుండా ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపులకు బాల, బాలికల హాస్టల్ భవన నిర్మాణం కొరకు రెండు ఎకరాల భూమినీ ఇస్తామని ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేస్తున్నది ఆని అన్నారు.



## గంగ భవాని ఆలయ నిర్మాణానికి భూమి పూజ..

తంగళ్ళపల్లి, మార్చి 02(జనం సాక్షి).
తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలోని రాముల గుట్ట వద్ద గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమం హాజరైన అతిధులు మాట్లాడుతూ గంగమ్మ ఆలయాన్ని అత్యంత సుందరంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మించాలని అన్నారు.గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ విషయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన అతిథులను గంగపుత్ర సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పుర్మాని మంజుల రామ్ లింగారెడ్డి,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరల్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,మాజీ సర్పంచ్ లు గణప శివజ్యోతి,ముడారి పోచయ్య,ఫిషరీస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సందిరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మాల్ యాదగిరి, నాయకులు మహేందర్,మహిపాల్ రెడ్డి,రాగి పల్లి రఘుపతి రెడ్డి,గణప మదన్ రెడ్డి,రాగి పల్లి ప్రతాప్ రెడ్డి,కడారి రామ్ రెడ్డి,తంగళ్ళపల్లి దేవయ్య,తంగళ్ళపల్లి రాజు, గంగపుత్ర సంఘ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## బైకు ఆర్టిసి బస్సు ఢీకొని ఒకరు దుర్మరణం

కథలాపూర్ (జనంసాక్షి):మెట్టుపల్లి మండలం వేంపేట గ్రామంలో ఈరోజు ఉదయం 11 గంటల సమయంలో కోరుట్ల మండలంలోని ఏకిణిపూర్ గ్రామానికి చెందిన దేవుడి నర్సారెడ్డి తన భార్య అనసూయతో యుక్తంగా తన మోటార్ సైకిల్ పై వేంపల్లి గ్రామానికి తన బంధువుల వివాహ శు భకార్యానికి వచ్చుచుండగా వేంపేట గ్రామ శివారులో ఎస్సార్ ఫంక్షన్ హాల్ ముందు నర్సారెడ్డికి ఎదురుగా ఆర్టీసీ బస్సు ఢీకొనగా నరసారెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు.అతని భార్య అనసూయ తీవ్ర గాయాలు కాగా ఆమెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి మెట్పల్లికి తరలించగా అక్కడి వైద్యులు చూసి మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాదుకు పంపినారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ నిరంజన్ రెడ్డి తెలియజేశారు.

## పరామర్శ


కథలాపూర్ (జనంసాక్షి):జగిత్యాల జిల్లా,కథలాపూర్ మండలం, సిరికొండ గ్రామానికి చెందిన ఏనుగు గంగారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం వారిని పరామర్శించారు.. సంఘటన గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# అపోలో హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



కథలాపూర్ (జనంసాక్షి):జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్ మరియు కథలాపూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య ఆధ్వర్యంలో కథలా పూర్ మండల కేంద్రంలో అపోలో రిచ్ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి డాక్టర్ బి.ఎన్ రావు కథలా పూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య ఈ సందర్భంగా లోక బాపు రెడ్డి మాట్లాడుతు అపోలో రిచ్ హాస్పిటల్ కరీంనగర్ గారి డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్ నాగం భూమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు షుగర్ బీపీ ఈసీజీ 2డి ఈకో మరియు డాక్టర్ల సలహా మేరకు ఉచిత మందులు పంపిణీ ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ చైతన్య యాం మరియు డాక్టర్ ఎం హరి కృష్ణ నరాల వైద్య నిపుణులు మరియు సురేష్ గౌడ్ మూత్రపిండ సంబంధ వ్యాధులకు సంబంధించి, వివిధ రకాల వైద్యం కి సంబంధించి 300 మందికి పైగా పరీక్షలు చేసి దానికి అనుకూలంగా మందులు ఉచితంగా పంపిణీ చేయుచున్నారు ఇలాంటి మంచి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్స్ వర్ధినేని నాగేశ్వర్ రావు,గుండారపు సౌజన్య గంగాధర్,మాజీ వైస్ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం.డీ. రఫీ,బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్,బొంగు నారాయణ గౌడ్,రిక్కల సంజీవ్ రెడ్డి,వంగరి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..

ముత్తారం మార్చి 02(జనంసాక్షి) :
ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షురాలు కలవేన స్వరూప చంద్రమౌళి ల కుమారుడు రమేష్ – సౌమ్య వివాహ వేడు కలకు మాజీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్ కలసి పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్లో ఆదివారం రోజున హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించి శుభాకాం క్షలు తెలిపారు.ఈ వేడుకలలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రామగాళ్ల మధుకర్, మాజీ ఉపసర్పంచ్ తాత స్వప్న బాలు, పి,ఏ, సి, ఎస్ డైరెక్టర్ గిరి వీరేందర్, పారుపల్లి గ్రామ మహిళ అధ్యక్షురాలు పెసరు పావని,దాసరి రవి తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అలరించిన గుడ్ లక్ పార్టీ



జగిత్యాల్ బ్యూరో , మార్చ్ 2,( జనంసాక్షి):జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో మనసా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యం లో “గుడ్ లక్ పార్టీ” పేరుతో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుక నిర్వహించబడింది. ఈ వేడుకలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ,నృత్యాలు స్కిట్స్, ప్రసంగాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించి అందరిని అలరించారు. కార్యక్రమం చివర్లో 10వ తరగతి విద్యార్థులు తమ అనుభవాల ను పంచుకుని, ఉపాధ్యాయులకు మరియు సీనియర్లుగా గౌరవించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వేడుకను మరింత అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజిత రావు తమ మాటల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తేజభరితమైన ఉపదేశం అందించి, వారికి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆశించారు. విజయవంతంగా నిర్వహించిన 9వ తరగతి విద్యార్థులు, టీచర్లను పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు ,హరిచరణ్ రావు ,మౌనిక రావు లు ప్రశంసించారు.

## నిరుపేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ.

మల్లాపూర్ మార్చి 02(జనంసాక్షి) మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మనల అశోక్ దుబాయ్ లో గత మూడు నెలల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించగా అతనికి ముగ్గురు అడ పిల్లలు ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకొని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎస్సై రాజు చేతుల



మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా నిరుపేదలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వారికి నిత్యం సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు

## ధర్మసమాజ్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా ఎనగందుల అనిల్

చిగురుమామిడి(జనంసాక్షి):చిగురుమామిడి మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షునిగా సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగందుల అనిల్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ తెలిపారు. ఆదివారం మండలంలోని సుందరగిరి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల అనిల్, ప్రధాన కార్యదర్శులుగా బోయిని శ్రీకాంత్, జిల్లెల్ల సురేష్, కార్యదర్శులుగా జేరిపోతుల వెంకటస్వామి, జిల్లెల నవీన్, కార్యదర్శిగా ఎనగందుల తిరుపతిలను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా పైసా రాజ్ కుమార్, గణేష్, కొంకట రమేష్, అందే సాగర్, కోల శ్రీనివాస్, బొట్ల సతీష్ ,గాదెపాక ప్రశాంత్, వంతడుపుల హరీష్ లను



ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎనగందుల అనిల్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.మహాత్మ జ్యోతిరావు పూలే,సాహు మహారాజ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరామ్ ఆశయాలు కొనసాగిస్తానని తెలిపారు.మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ధర్మసమాజ్ పార్టీ పేదల రాజ్యాన్ని స్థాపించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.



## శ్రీపాదరావు సేవలు మరువలేనివి

### డీసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్య

మంథని, (జనంసాక్షి) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివని డీసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్య కొనియాడారు. ఆదివారం దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పాలకుర్తి మండలం టోల్ గేట్ వద్ద సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ప్రతి ఒక్కరూ శ్రీపాదరావు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో శ్రీపాదరావు జయంతి వేడుకలు



మంథని, (జనంసాక్షి) : స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 88వ జయంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం కామన్ వద్ద ఆదివారం భక్తులకు మంథని, కమాన్ పూర్, ముత్తారం, రామగిరి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, రెబల్ రాజు, మోతుకూరి అవినాష్, వినీత్ యాదవ్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు నూనెటి మల్లికార్జున్, ఇరుగురాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డార్విన్ వార్షికోత్సవం



అలరించిన విద్యార్థిని విద్యార్థుల ఆటపాటలు

చిగురుమామిడి, మార్చి 2(జనంసాక్షి) :చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలతో, నాటికలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సమ్మిరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ పాఠశాల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేశామని, రానున్న రోజుల్లో ఇంకా మెరుగైన విద్యా విధానాలతో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధా రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ముత్తారం, మార్చి 02(జనంసాక్షి) :**మంథని నియోజకవర్గ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఆదివారం శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలను ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాద రావు విగ్రహానికి కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం శ్రీపాద రావు జయంతి వేడుకల సందర్బంగా కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజల మనిషిగా రాష్ట్ర శాసన సభకు స్పీకర్ గా పనిచేసిన మహోన్నత వ్యక్తి అని, పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే గా గెలుపొంది మంథని ప్రజల తోపాటు రాష్ట్ర ప్రజలకు అనేక సేవలందించారని గుర్తు చేశారు. అదేవిధంగా ముత్తారం మండలంలోని ప్రభుత్వం కార్యాలయలలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లాడి యాదగిరి రావు, గోవిందుల పద్మ,మద్దెల రాజయ్య,గాధం శ్రీనివాస్, అల్లం కుమారస్వామి,ఎస్ కే వాజీద్ పాషా, తూటి రఫీ,తాళ్ళపెల్లి కుమార్, బక్కతట్ల కుమార్, దొంతరవేన రాకేష్, గోవిందుల ఆనంద్,అకోజు అశోక్ చారి,గడ్డం శశికుమార్, దాసరి చంద్రమౌళి,బుర్ర కృష్ణ, పంజాల కుమారస్వామి, బుర్ర రవీందర్, కొల విజయ్, బక్కతట్ల వినీత్, బియ్యని శివ కుమార్,చిలువేరు లక్ష్మణ్,గట్టు సదయ్య,మండల రవి,గోస్కుల రాకేష్, పన్నాల సురేష్,పర్శ ఓదెలు,పుప్పాల కమలాకర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు



# మానేరు కాలువకు చివరి ఆయకట్టు నీరు కొనసాగించాలి



**ముస్తాబాద్, మార్చి 2(జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం తేర్లుమద్ది గ్రామంలో చివరి ఆయకట్టు రైతులకు వ్యవసాయానికి నీరు అందించాలని. బైటి నవీన్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు తప్పితే మా ఆయకట్టు ప్రాంతం ఉన్నటువంటి రైతులకు ఎప్పుడు కూడా పంటల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న పది సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం తప్ప అన్ని ప్రభుత్వాలు కూడా మొండిచేయ్యే చూపుతున్నాయి. మొన్నటికి మొన్న 2 రోజుల క్రిందట ఈఈని కలిసి ఈ సమస్య తెర్లుమద్ది గ్రామంలో చాల ఇబ్బందికరంగా ఉంది రైతులు అరిగోస పడుతున్నారు .పూర్తిగా నీళ్ళు వస్తాలేవు అని ఈ ఈ కలిస్తే సానుకూలంగా స్పందించి 2 రోజులకే వాళ్ళ లెక్కల ప్రకారం వారానికి 2 రోజులు వస్తాయని చెప్పిన, ఈఈ రోజుకు 10 గంటలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఇది ఇలాగే ఉంటే వచ్చే శనివారం చూసి ఆ తరువాత తాసిల్దార్ ఆపీసు ను. ఇరిగేషన్ ఆఫీసు ను. ముట్టడిస్తాం దశలవారీగా రైతులతో పెద్ద ఎత్తున ఇరిగేషన్ ఆఫీస్ ముందు నిరసన తెలుపుతాం. తెర్లుమద్ది బిఆర్ ఎస్ నాయకులు బైతి నవీన్ హెచ్చరించడం జరిగినది ఈ కార్యక్ర మంలో పాల్గొన్న రైతులు అజ్మీర శంకర్ నాయక్, మదునూరి చంద్ర య్య, అంతడుపుల దేవయ్య, ఉల్లి బాబు, బండిపెల్లి చంద్రమౌళి,కట్ట అనిల్, టోవిటి బాబు, కొమ్మెట రాజు, దాసరి భూమేశ్,పాల్గొన్నారు.

# ఘనంగా పూలే అంబేద్కర్ జ్ఞానమాల








**గోదావరిఖని,(జనంసాక్షి):**బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం, 76 సంవత్సరాలు గడుస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో,, ఎన్ టి పి సి పట్టణంలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాలు చేపట్టారు, ఆలయ ఫౌండేషన్ సి ఈ ఓ తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో- కన్వీనర్ పెగడపల్లి నారాయణలు ఎన్టిపిసి (జ్యోతి నగర్) పట్నంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, దళిత బడుగు అనగారిన వర్గాల హక్కుల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు, పూలే అంబేద్కర్,ను స్ఫూర్తిగా తీసుకొని దళిత బహుజనలు ముందుకు వెళ్లాలని అన్నారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దొమ్మటి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,, మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ పెగడపల్లి నారాయణ లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సురేష్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ సానాపూర్ శ్రీనివాస్ రేవల్లి లక్ష్మణ్ రెండో డివిజన్ అధ్యక్షులు నాగభూషణం,, తదితరులు పాల్గొన్నారు.

# అజాతశత్రువు శ్రీపాద రావుకు ఘన నివాళి

## ◆ కమాన్ పూర్‌లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను ఆదివారం కమాన్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీపాదరావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమాన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో శ్రీపాదరావు బర్త్డే కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు పేషెంట్లకు అరటి పండ్లు పంపిణీ చేశారు. అలాగే యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీపాద రావు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన నాయకులు



**ముత్తారం, మార్చి 02(జనంసాక్షి) :**హైదరాబాద్ అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన హాస్పిటల్స్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, సిరిపూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తోపాటు ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు కలసి ఆదివారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆసుపత్రి సేవలను పొందడంలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడం, విశ్వసనీయ సేవలను అందించే లక్ష్యంగా హాస్పిటల్‌ను చైతన్య అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు.హాస్పిటల్ అత్యాధునిక వైద్య సదుపాయం అందరికి అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ ను ఏర్పాటు చేసారని అయన పేర్కొన్నారు. ఇక్కడ ఆరోగ్య సంరక్షణకు మించిన సంరక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య కుటుంబ సభ్యులతోపాటు మాజీ మంత్రి కుటుంబ సభ్యులు ముత్తారం మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు



**గోదావరిఖని, (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 88వ జయంతి సందర్భంగా రామగుండం కార్పొరేషన్ తాజా మాజీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పూలమాలతో దుద్దిల్ల శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మేయర్ డాక్టర్ భంగి అనిల్ కుమార్ , 42వ డివిజన్ మాజీ బాల రాజ్ కుమార్ 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ బిందె నాగభూషణం గౌడ్ 27 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కలవల శిరీష సంజీవ్,ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు




**రామగుండం, (జనంసాక్షి) :**రామగుండం పట్టణంలోని తబితా అనాద ఆశ్రమంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ ఆదేశాల మేరకు. నాయకులు అప్పాసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు 88వ. జయంతి వేడుకలను. కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ తో పాటు. తాజా మాజీ కార్పొరేటర్లు. వివిధ డివిజన్ ల అధ్యక్షులు. నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారు



**గోదావరిఖని, (జనంసాక్షి,) :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధిస్తారని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జీఎం కాలనీలోని బిజెపి ఎస్సి మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లాలోని బిజెపి కార్యకర్తలు కష్టపడి పనిచేశారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారన్నారు. పెద్దపల్లి జిల్లాలో బీజేపీ బలమయిన శక్తిగా ఎదుగుతున్నదని అన్నారు.రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజేపీ అభ్యరులు విజయం సాధించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి మొదటి సారి వచ్చిన సందర్భంగా ఎస్. కుమార్ ఆయనను సన్మానించారు, ఈ సమావేశంలో బిజెపి నేతలు కందుల సంధ్యా రాణి, మతాంగి రేణుక , గుండబోయిన భూమయ్య, ఉపేందర్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరులకు ఘన నివాళులు



**రామగుండం, (జనంసాక్షి) :** అంతర్గాం మండలంలోని కుందనపల్లి గ్రామంలో. ఎం ఆర్పీఎస్. ఎంఎస్ పీఅనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని.ముప్పై సంవత్సరాల ఎంఆర్‌పీఎస్ సుదీర్ఘ పోరులో అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి కొండల రాజేందర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్.ఎంఎస్‌పీ నాయకులుపాల్గొన్నారు.